# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.05.11-2024.

**రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించు "స్కై మీట్స్ సీ" కార్యక్రమం బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

విజయవాడ – శ్రీశైలం మధ్య ప్రయోగాత్మకంగా చేపట్టనున్న సీ ప్లేన్ సర్వీసు. ఈ నెల 09 తేదిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న విజయవాడలోని పున్నమి ఘాట్ లో "స్కై మీట్స్ సీ" పేరుతో నిర్వహించనున్న సీ ప్లేన్ డెమో కార్యక్రమం నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్య అతిధిగా పాల్గొని "స్కై మీట్స్ సీ" పేరుతో నిర్వహించనున్న సీ ప్లేన్ డెమో కార్యక్రమాన్ని ప్రారంబించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ఈరోజు పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేయు భద్రతా ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు ఇతర అధికారులతో కలిసి పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి కార్యక్రమంలో ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మరియు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారితో పాటు, ఇన్ చార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా గారు, డి.సి.పి.లు గౌతమి షాలి ఐ.పి.ఎస్.గారు, కృష్ణ మూర్తి నాయుడు గారు, ఎ.డి.సి.పి. జి.రామకృష్ణ గారు, ఏ.సి.పి.లు, రెవెన్యూ అధికారులు, ఫైర్ అధికారులు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *